# యాకోబు పరలోకంలోకి చూశాడు

**ప్రార్థన :** ప్రియమైన దేవా, పాతనిబంధనలోని మూలపురుషులు చేసిన సాహసకార్యాలను పిల్లలు ప్రశంసించగలగడానికి, వాటి నుండి తగిన పాఠాలు నేర్చుకోవడానికి సహాయం చేయండి.

క్రింద ఇవ్వబడిన వాటి నుండి పిల్లల వయసుకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

పరలోకానికి ఒక నిచ్చెన వేయబడి ఉండడం, దేవదూతలు దానిపై ఎక్కుతూ దిగుతూ ఉండడం యాకోబు కలలో చూశాడు. (ఆదికాండం 28:12)



యాకోబు స్వప్నంలో చూసిన నిచ్చెనను గూర్చిన కథను ఒక పెద్ద బిడ్డ లేదా ఒక టీచర్ చెప్పాలి లేదా ఆదికాండం 28:10–22 నుండి చదివి వినిపించాలి. ఇశ్రాయేలు జనాంగం యొక్క మూల పురుషులలో ఒకడైన యాకోబుకు దేవుడు తన్నుతాను ఎలా బయలుపర్చుకొన్నాడో ఈ సంఘటన వివరిస్తుంది.

కథ చెప్పిన తర్వాత ఈ **ప్రశ్నలడగండి.** *(ప్రతి ప్రశ్న ప్రక్కనే జవాబు సూచించబడింది.)*

- తన ప్రయాణంలో విశ్రాంతి కొరకు ఆగి, నిద్రించేటప్పుడు యాకోబు దేనిని తలగడగా ఉపయోగించాడు? *(11వ వచనం చూడండి.)*
- యాకోబు దేనిని గూర్చి కల కన్నాడు? *(12వ వచనం)*
- యాకోబు సంతానం ఏ మేరకు విస్తరిస్తుందని దేవుడు వాగ్దానం చేశాడు? *(14వ వచనం)*
- ప్రపంచం లోని కుటుంబాలన్నింటికీ ఎవరు ఆశీర్వాదమవుతారని దేవుడు చెప్పాడు? *(14వ వచనం)*
- తనప్రయాణమును గురించి యాకోబుకు ప్రభు ఎటువంటి నిశ్చయిత అనుగ్రహించెను? *(15వ వచనం)*
- యాకోబు మేలుకొన్న తర్వాత ఎందుకు భయపడ్డాడు? *(16–17 వచనాలు)*
- తనకు దేవుడు ఇచ్చిన దానంతటినుండి పదవ వంతు ఎవరికిస్తానని యాకోబు ప్రయాణం చేశాడు *(20–22 వచనాలు)*

యాకోబు దర్శనాన్ని **నాటికగా ప్రదర్శించండి.** (ఆదికాండము 28:10–22)

- ఆరాధన నడిపించే ముఖ్యనాయకున్ని సంప్రదించి పిల్లలు ఈ చిన్న నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.

- పిల్లలు నాటికను సిద్ధంచేయడానికి సహాయపడుతూ మీ బోధనా సమయాన్ని వారితో కలిసి గడపండి.
- కథలోని అన్ని విషయాలను ప్రదర్శించనవసరం లేదు.
-
- **పెద్ద పిల్లలు** లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.

  **యాకోబు** (ఒక రాయిని, చిన్న సీసాను తన వద్ద ఉంచుకోవాలి)

  **దేవుని స్వరం**

  **కథకుడు :** కథకుడు కథను సంక్షిప్తంగా చెప్పి, పిల్లలు ఎప్పుడు ఏం చేయాలో, ఏం చెప్పాలో జ్ఞాపకం చేయాలి.
- **చిన్న పిల్లలు** దేవదూతల పాత్రలు ధరించాలి. ఒక నిచ్చెనను లేదా అటువంటి దాన్ని తయారు చేసుకోవాలి. లేదా కుర్చీలను నిచ్చెనలాగా ఉపయోగించాలి.

**కథకుడు:** ఆదికాండం 28:10–22 నుండి కథ చెప్పాలి. తర్వాత యాకోబు ఏమంటున్నాడో వినండి అనాలి.

**యాకోబు:** చాలా రాత్రయ్యింది నేను బాగా అలసిపోయాను ఇక్కడ పడుకొంటాను. నాకు విశ్రాంతి కావాలి. అంటూ ఒక రాయిని తలక్రింద పెట్టుకొని పడుకోవాలి.

**దేవదూతలు:** యాకోబు దగ్గర ఒక నిచ్చెన వేసి, దాని మీద ఎక్కుతూ, దిగుతూ ఉండాలి.

**దేవుని స్వరం:** (గట్టిగా, స్పష్టంగా నెమ్మదిగా చెప్పాలి.)

యాకోబూ! నేను నీ తండ్రియైన ఇస్సాకు మరియు నీ తాత అయిన అబ్రాహాముల దేవున్ని నీ సంతానాన్ని విస్తారంగా అభివృద్ధి చేస్తాను వారి ద్వారా ఈ లోకమంతటినీ ఆశీర్వదిస్తాను. నేను నీ పట్ల శ్రద్ధ వహిస్తాను.

**దేవదూతలు:** నిచ్చెన తీసుకొని వెళ్ళిపోవాలి.

**యాకోబు:** యాకోబు నిద్రమేల్కొని లేచి నిలబడాలి. తర్వాత ఇలా అనాలి. "ఎంత శక్తి వంతమైన స్వప్నం! ఇది చాలా విచిత్రమైన ప్రదేశం, భయం గొల్పే ప్రదేశం! ఎందుకంటే ఇక్కడ దేవుడున్నాడు దీనికి జ్ఞాపకార్థంగా ఒక చిహ్నాన్ని ఉంచుతాను. తలక్రింద పెట్టుకొన్న రాయిని తీసి నిలువబెట్టి సీసా లోనుండి దాని మీద నూనె పోసినట్టుగా చేయాలి.) తర్వాత, "ఒక వేళ నా ప్రయాణంలో ఆయన నాకు తోడుగా ఉండి నన్ను కాపాడితే ఆయనే నాకు దేవుడు.

**కథకుడు:** నాటిక ప్రదర్శించడంలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.

**ప్రశ్నలు:** ఒక వేళ పిల్లలు పెద్దలకొరకు ఈ నాటికను ప్రదర్శించినట్టయితే, పాఠం మొదటిభాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడా వారు పెద్దవారిని అడగవచ్చు.

దేవుడు తన భక్తులకు తన్ను తాను కనపర్చుకొన్న ఇతర ఉదాహరణలు చెప్పమని పిల్లల నడగండి. పిల్లలు ఉదాహరణలు చెప్పేలా చూడండి.

**పటం:** ఒక నిచ్చెన పటం గీసి దాన్ని చూస్తూ గీయమని పిల్లలకు చెప్పండి. వారు తమ పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపిస్తూ, పరలోకానికి వేయబడిన నిచ్చెన, మనమాయనను చూడలేకపోయినా ఆయన మనతోపాటు ఉన్నాడని చూపిస్తుందని వివరించాలి.



**కంఠత వాక్యం** : ఎఫెసి 5:20

"మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట సమస్తమును గూర్చి తండ్రియైన ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుము."

తనను నమ్మేవారిని కనిపెట్టడానికి మరియు సంరక్షించడానికి దేవుడు వారితో అన్ని వేళలా ఉంటాడని వివరిస్తూ పెద్ద పిల్లలు ఒక పద్యంగాని, పాటగాని వ్రాయాలి.

**కవిత:** కీర్తన 139:7–10 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠత చెప్పాలి.

నీ ఆత్మయొద్దనుండి నేనెక్కడికి పోవుదును?
నీ సన్నిధినుండి నేనెక్కడికి పారిపోవుదును?
నేను ఆకాశమున కెక్కినను నీవు అక్కడను ఉన్నావు.
నేను పాతాళమందు పండుకొనినను. నీవు అక్కడను ఉన్నావు
నేను వేకువ రెక్కలు కట్టుకొని
సముద్ర దిగంతములలో నివసించనినను
అక్కడను నీ చేయి నన్ను నడిపించును.
నీ కుడిచేయి నన్ను పట్టుకొనును.

**ప్రార్థన:** తండ్రీ యాకోబుకు నిన్ను నీవు కనపర్చుకొన్నందుకు వందనాలు. యాకోబుతో ఉన్నట్టుగా నీవు మాతో ఎల్లప్పుడూ ఉంటావని మాకు తెలుసు. అతని వలె మేము కూడా నీయందు విశ్వాసముంచడానికి సహాయం చేయి. యాకోబు సంతానం నుండి వచ్చిన యేసుద్వారా నన్ను మరియు అందరిని ఆశీర్వదించినందుకు వందనాలు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net